మన్ననూర్‌లిం గమయ్యకుపూ జలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

11 నుంచి చెన్నకేశవస్వామి జాతర

అమ్రాబాద్, మార్చి 4 : పదర మండలంలోని రాయలగండి లక్ష్మీచెన్నకేవశస్వామి జాతరను ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే వంశీకృష్ణ సోమవారం ఆవిష్కరించారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మన్ననూర్ లింగమయ్య, దర్గాను సందర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరినారాయణగౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చారకొండ, మార్చి 4 : మండలంలోని తిమ్మాయిపల్లికి చెందిన బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ మహేశ్ ఉన్నారు.

మార్కండేయ ఆలయంలో..

అచ్చంపేట, మార్చి 4 : పట్టణంలోని మార్కండేయ ఆలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ పూజలు చేశారు. అనంతరం శివమాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు కిశోర్, శకుంతల, కౌన్సిలర్ గౌరీశంకర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మసీదుల్లో ఏర్పాట్లపరి శీలన

మసీదువద్దప రిసరాలనుప రిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి, మార్చి 4 : రంజాన్ పర్వదినాలు సమీపిస్తున్న నేపథ్యంలో ముస్లిం సోదరులు నమాజ్ చేసుకునేందుకు వీలుగా పూర్తి ఏర్పాటు చేయడంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీలోని మసీదులను మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పరిశీలించారు. మసీదుల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి, తాగునీరు, విద్యుత్ సదుపాయాలపై సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహెద్ పాల్గొన్నారు.

పల్స్ పోలియోను వందశాతం పూర్తి చేయాలి

ఇంటింటి పోలియో కార్యక్రమాన్నిప రిశీలిస్తున్నడీ ఎంహెచ్‌వో

- **డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్**

బిజినేపల్లి, మార్చి 4 : జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వందశాతం పూర్తి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి సుధాకర్‌లాల్ అన్నారు. సోమవారం మండలంలోని మంగనూర్‌లో ఇంటింటి పోలియో కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఐదేండ్లలోపు చిన్నారులందరికీ చుక్కలు వేయాలని సూచించారు. జిల్లాలోని గ్రామాలు, తండాలు, హైరిస్క్ ఏరియాలు, అంగన్‌వాడీలో అందరికీ చుక్కలు వేయాలన్నారు. అనంతరం శివమాలధారులకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్, డాక్టర్ అలోచన, కుమార్, యాదగిరి, పద్మ పాల్గొన్నారు.

సర్కారు దవాఖానల్లోనే ప్రసవాలు

పెద్దకొత్తపల్లి, మార్చి 4 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదైన ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేసుకునేలా చూడాలని అదనపు డీఎంహెచ్‌వో వెంకటదాసు అన్నారు. పెద్దకొత్తపల్లి పీహెచ్‌సీని ఆయన సోమవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు ప్రతి కుటుంబానికి ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, బాలాజీసింగ్, లక్ష్మి, పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో...

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 4 : పట్టణంలో వైద్య సిబ్బంది సోమవారం ఇంటింటికెళ్లి పోలియో చుక్కలు వేశారు. గీతాంజలి ప్రైమరీ స్కూల్‌లో ఉన్న సెంటర్‌ను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణాధికారి నిరంజన్, మల్లమ్మ, కల్యాణ్, చంద్రకళ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

బాధితకు టుంబానికిఆ ర్థికసాయం అందజేస్తున్నమి త్రబృందం

ఊర్కొండ, మార్చి 4 : కష్టాల్లో ఉన్న తోటిమిత్రుడికి ఆర్థికసాయం అందజేసి గొప్ప మనసును చాటుకున్నారు. మండలంలోని బొమ్మరాజుపల్లికి చెందిన కృష్ణయ్య ఇటీవల నల్గొండ జిల్లా మల్లేపల్లి వద్ద బ్రెయిన్‌స్ట్రోక్‌తో అనారోగ్యానికి గురయ్యాడు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు చికిత్స నిమిత్తం తరలించారు. గ్రామ బీజేపీ నాయకులు కుటుంబ సభ్యులను సోమవారం కలిసి రూ.80వేలు, భవాని యూత్ తరపున రూ.10వేలను అందజేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో...

కల్వకుర్తి, మార్చి 4 : అనారోగ్యంతో బాధపడుతున్న ఆశ కార్యకర్త ప్రశాంతికి సోమవారం మిత్రఫౌండేషన్ సభ్యులు రూ.5 వేలను అందజేశారు. కార్యక్రమంలో చంద్రకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రజలపాలిట శాపం

- **జిల్లా వ్యాప్తంగా గృహజ్యోతికి బ్రేక్**

వెల్దండ, మార్చి 4 : ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రజల పాలిట శాపంగా మరాయి. ప్రభుత్వం 6 గ్యారెంటీలో భాగంగా అమలుచేస్తున్న గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించింది. అయితే గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులను నుంచి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు ఈనెల నుంచే జీరో కరెంట్ బిల్లులు ఇస్తామని ప్రకటించారు. అయితే ప్రజలు దీనికి మొదట్లోనే అర్హులు కాకుండాపోయారు. విద్యుత్ సిబ్బంది గ్రామాల్లో మొదటిరోజు జీరోబిల్లులు ఇచ్చి.. ఆ వెంటనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బిల్లులు వసూళ్లు చేస్తున్నామని తెలిపారు.

అనుమతి లేకుండా అడవిలోకి వెళ్లొద్దు

- **ఎఫ్‌ఆర్వో శరత్‌చంద్రారెడ్డి**

కొల్లాపూర్, మార్చి 4 : నల్లమలలో పెద్ద పులులు సంచరిస్తున్నందున అనుమతి లేకుండా ఎవరూ వెళ్లొద్దని కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజర్ శరత్‌చంద్రారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం అమరగిరి సమీపంలోని అడవిలో మల్లయ్య సెల పుణ్యక్షేత్రాన్ని సిబ్బందితో కలిసి తనిఖీ చేశామన్నారు. ఆ ప్రాంతంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఆనవాళ్లు లేవన్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌ఆర్వో విలేకరులతో మాట్లాడుతూ కొల్లాపూర్ రేంజ్ పరిధిలోని అటవీప్రాంతంలో వన్యప్రాణులతోపాటు పెద్ద పులుల సంచారం బాగా పెరిగిందన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా అడవిలోకి వెళ్తే వైల్డ్ లైఫ్, ఫారెస్ట్ ప్రొటెక్షన్ యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువులు, గొర్రెల కాపరులు అడవిలోకి వెళ్లి నిప్పు పెట్టడం వంటివి చేస్తే ఏడేండ్ల వరకు జైలు శిక్షతప్పదన్నారు. ఈ మధ్యకాలంలో సుమారు 10 పులులు తిరుగుతున్నట్లు ట్రాప్ కెమెరాల్లో రికార్డయినట్లు ఆయన వివరించారు. కాలినడకన శ్రీశైలానికి వెళ్లాలనుకునే వారు మన్ననూర్ నుంచి రోడ్డు మార్గంగుండా వెళ్లాలని సూచించారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- **కలెక్టర్ ఉదయ్‌కుమార్**

నాగర్‌కర్నూల్, మార్చి 4 : ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 16 ఫిర్యాదులు అందాయి. వాటిని కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు అందజేసి మాట్లాడారు. 15 భూ సమస్యలపై కాగా, ఒకటి విద్యాశాఖకు సంబంధించిన ఫిర్యాదు వచ్చిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, డీఆర్‌డీఏ చిన్న ఓబులేషు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఫిర్యాదులుచేస్తున్న బాధితులు

ఎస్పీ కార్యాలయానికి పది..

ఫిర్యాదులనుస్వీకరిస్తున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి పది ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రామేశ్వర్ ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదులను పరిష్కరించాలని ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులను ఆదేశించారు. న్యాయం చేయాలని ఆరు, భూమి పంచాయితీకి సంబంధించి నాలుగు ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా

- **లక్ష్మాపూర్‌లో భారీగా ఇసుక అక్రమ డంపులు!**
- **పట్టించుకోని అధికారులు**

లక్ష్మాపూర్‌లో డంపు చేసిన ఇసుక

ఉప్పునుంతల/ అచ్చంపేట, మార్చి 4 : ఇసుకను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చేతులెత్తేయడంతో మండలంలో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతున్నది. అభివృద్ధి పనుల పేరిట అధికార పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా దుందుభీ వాగును లూటీ చేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు నియోజకవర్గంలో సీసీ రహదారుల నిర్మాణం పేరిట ట్రాక్టర్లు, టిప్పర్లతో కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, హైదరాబాద్ ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పలువురు ఫిర్యాదు చేసినా అధికార పార్టీ నాయకులకు భయపడి అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇసుక తరలింపుతో భూగర్భజలాలు తగ్గుముఖం పట్టాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టకపోతే బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతామని పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు హెచ్చరించారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట, మార్చి 4 : ఉప్పునుంతల మండలంలోని పీజీ లక్ష్మాపూర్‌లో అధికార పార్టీకి చెందినవారు సీసీరోడ్ల పేరిట భారీగా ఇసుక డంపులతో వ్యాపారం చేస్తున్నారని బీఆర్‌ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు శేఖర్‌గౌడ్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. దాదాపు 300 ట్రిప్పుల ఇసుకను డంపు చేసి రాత్రివేళ ట్రిప్పర్ల ద్వారా రవాణా చేస్తున్నారని ఆరోపించారు. ఒక టిప్పర్ ఇసుకను రూ.25వేల నుంచి రూ.30వేల వరకు అమ్ముకుంటున్నారన్నారు. కొందరు రాజకీయ నాయకులు ఇసుక అక్రమ రవాణాను ఉపాధిగా చేసుకొని లబ్ధి పొందుతున్నారని తెలిపారు. దుందుభీ వాగును లూటీ చేయడంతో భూగర్భజలాలు ఎండిపోతున్నాయన్నారు. స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులు చర్యలు చేపట్టి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరారు. నిజంగా అభివృద్ధి పనులకు వినియోగిస్తే మంచిదే కానీ.. వ్యాపారం చేసుకుంటూ ఇతర ప్రాంతాలకు ట్రిప్పర్ల ద్వారా కొందరు అధికారపార్టీ నాయకులు కాంట్రాక్టర్లుగా మారి ఇసుకను తరలిస్తున్న వైనంపై నిఘా పెట్టి దుందుభీ వాగును కాపాడాలని కోరారు.

అనుమతుల్లేకుండా ఇసుక దందా

- **జేసీబీ, ట్రాక్టర్లను పట్టుకుని వదిలేసిన రెవెన్యూ, పోలీస్ అధికారులు**

అచ్చంపేట రూరల్, మార్చి 4 : మండలంలోని చంద్రసాగర్ నుంచి అనుమతులు లేకుండా జేసీబీ, ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తూ ఇసుకాసురులు సొమ్ము చేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సోమవారం చంద్రసాగర్ వాగు, బొల్గాట్‌పల్లి, రంగాపూర్ శివారులోని వాగులో జేసీబీలతో ఇసుకను తోడుతుండగా తాసీల్దార్ మురళీమోహన్, ఎస్సై రాములుకు గ్రామస్తులు ఫోన్‌లో సమాచారమిచ్చారు. గంట తరువాత ఆర్ఐ, కానిస్టేబుళ్లను ఘటనా స్థలానికి పంపగా అప్పటికే ట్రాక్టర్లలో ఇసుకను మాయం చేసి ఖాళీ ట్రాక్టర్లు, జేసీబీలను వారికి చూపించారు. దీంతో సరైన ఆధారాలు లభించలేదనే సాకుతో జేసీబీ, ట్రాక్టర్లను వదిలేశారు. కాగా మార్చి 1వ తేదీన పట్టణంలోని ఓ ఇంటి నిర్మాణం వద్ద అనుమతులు లేకుండా ఇసుకను లారీతో డంప్ చేస్తుండగా కాలనీవాసులు రెవెన్యూ అధికారులకు సమాచారమిచ్చారు. ఆర్ఐ అక్కడికి చేరుకుని లారీని తాసీల్దార్ కార్యాలయానికి తరలించి లారీ యాజమానిపై చర్యలు తీసుకోకుండానే వదిలేశారు. ఈ రెండు ఘటనలతో రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇసుకాసురులతో మిలాఖత్ అయ్యి వారి అక్రమ వ్యాపారానికి బహిరంగంగానే మద్దతు తెలుపుతున్నారని ప లువురు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏ ర్పాటుతో ఇసుక అక్రమ వ్యాపారాలు పెరిగాయని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో గ్రామాల్లో సీసీరోడ్ల పేరుతో మొల్గర వాగులో అధికారికం గా అనుమతులు తీసుకొని చంద్రవాగులో ఇసుకను అక్రమంగా తోడుతున్నారు. మంచి ఇసుకను భవన నిర్మాణాలకు అధికరేట్లకు విక్రయిస్తూ నాసిరకం ఇసుకను సీసీరోడ్లకు వినియోగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై తాసీల్దార్ మురళీమోహన్‌ను వివరణ కోరగా బొల్గాట్‌పల్లి వద్ద ఉన్న చంద్రవా గు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఆర్ఐ, కానిస్టేబుల్స్‌ను పంపించామన్నారు. అక్కడ జేసీబీ, ఖాళీ ట్రాక్టర్లు ఉండడంతో కేసునమోదు చేయాలని ఎస్సై రాములును ఆదేశించామని, ఇసుక లేకుంటే చర్యలు తీసుకోలేమన్నారు.

వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్

పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

తిమ్మాజీపేట, మార్చి 4 : పురుగులమందు తాగివ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని అమ్మపల్లిలో చోటుచేసుకున్నది. ఏఎస్సై ప్రిస్కిలా వివరాల మేరకు.. గ్రామానికి చెందిన నడిమింటి బాలయ్య (54) కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో ఆదివారం నొప్పిని భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.

ఇంటర్ విద్యార్థికి అస్వస్థత

నాగర్‌కర్నూల్, మార్చి 4 : ఇంటర్ పరీక్షా కేంద్రంలో ఓ విద్యార్థి అస్వస్థతకు గురైన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం చోటుచేసుకున్నది. తాడూరు మండలం యత్మతాపూర్‌కు చెందిన గోవర్ధన్ నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. సోమవారం నాగర్‌కర్నూల్ విజేత కళాశాలలో పరీక్ష రాస్తున్న క్రమంలో ఫిట్స్ రావడంతో పరీక్షా హాల్‌లోనే పడిపోయాడు. గమనించిన ఇన్విజిలేటర్లు 108లో ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. అనంతరం ఆ విద్యార్థిని పరీక్షకు అనుమతించారు.

ప్రశాంతంగాకొ నసాగుతున్నఇ ంటర్‌పరీ క్షలు

కల్వకుర్తి రూరల్, మార్చి 4 : పట్టణంలోని ఏడుపరీక్షా కేంద్రాల్లో సోమవారం ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం మూడోపరీక్ష ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మూడో రోజు ఏడుకేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైఆర్ఎం, ఎంజేపీ కల్వకుర్తి, ఎంజేపీ ఊర్కొండ, కృష్ణవేణి, న్యూఎరా కళాశాలల్లో 1,558 మంది విద్యార్థులకుగానూ 83 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 1,349 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ సురేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ద్వితీయ సంవత్సరం మూడోపరీక్ష రాయనున్నట్లు సీఎస్ పేర్కొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, మార్చి 4 : ఐదుపరీక్ష కేంద్రాల్లో సోమవారం ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు సజావుగా కొనసాగాయి. ప్రభుత్వ బాలుర జూనియ ర్ కళాశాలలో 171 మంది విద్యార్థులకు 159 మంది, బాలికల జూనియర్ కళాశాలలో 189మందికి 165, ప్రగతి జూనియర్ కళాశాలలో 268 మందికి 239, త్రివేణికళాశాలలో 326మందికి 299, చైతన్య జూ నియర్ కళాశాలలో 192 మందికి 180.. మొత్తంగా 1,146 మందికి 1,042 పరీక్షలు రాయగా 104మంది గైర్హాజరైనట్లు ఇంటర్ ముఖ్య సూపరింటెండెంట్ వెంకటయ్య తెలిపారు.

బోనాల ఊరేగింపు

బోనాలలో ఎడ్లబండ్లతో ఊరేగింపు ప్రజలు

బిజినేపల్లి, మార్చి 4 : మండలకేంద్రంలోని చౌడేశ్వరీదేవి ఆలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఎడ్ల బండ్లు, బోనాలతో మహిళలు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగాస్వ పరిపాలనది నోత్సవం

తాడూరు, మార్చి 4 : మండలంలోని పర్వతాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవా న్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి పాఠాలను బోధించారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రయ్య, ఉపాధ్యాయులు ఆనందరాజు, సత్యం, మాణిక్యమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.


పర్వతాయిపల్లిలో స్వయం పరిపాలనది నోత్సవం

నేటినుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు


వేంకటేశ్వరస్వామి మూలవిరాట్

కల్వకుర్తి, మార్చి 4 : పట్టణంలోని సుభాష్ నగర్‌లో లక్ష్మీ పద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 5 నుంచి 7వరకు మూడు రోజులపాటు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని రంగురంగులతో తీర్చిదిద్దారు. విద్యుద్దీపాలతో అలంకరించనున్నారు. ఈ నెల 5 మంగళవారం ప్రారంభంలో భా గంగా ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయి. ఉదయాన్నే స్వామివారిని సుప్రభాతంలో మే ల్కొలిపి అభిషేకాలు నిర్వహిస్తారు. సాయం త్రం 6.30గంటలకు స్వామివారి ఎదుర్కోళ్లు కార్యక్రమం నిర్వహిస్తారు.

6న కల్యాణోత్సవం..

వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం బుధవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు మహాపండితుల ప్రవచనాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు వినిపిస్తారు. సాయంత్రం వెల్‌బేబీషో, గద్వాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్నమాచార్య సంకీర్తన విభావరి కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు స్వామివారి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా జరిపిస్తారు.

7న గరుడసేవ..

ఈనెల 7న సాయంత్రం స్వామి వారికి గరుడసేవ నిర్వహిస్తారు. ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు, ఆధ్మాత్మిక ప్రసంగాలు, హనుమాన్ చాలీసా పారాయణం, ఆటపాటల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధానం కార్యక్రమాలు చేపడతారు.

గంట్రావుపల్లిలో షార్ట్ సర్క్యూట్

- **పలువురి ఇండ్లలో కాలిపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు**


షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయినఫ్యాన్ చుట్టు నల్లటి పొగ

పెద్దకొత్తపల్లి, మార్చి 4 : విద్యుత్ వైర్లు తెగిపడడంతో షార్క్ సర్క్యూట్ అయ్యి పలువురి ఇండ్లల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిబూడిదైన ఘటన సోమవారం గంట్రావుపల్లిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే మండలంలోని గంట్రావుపల్లిలో 11 కేవీకి సంబంధించిన వైర్లు తెగిపడడంతో షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. దీంతో గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లోని వందలాది ఇండ్లలోని ఫ్రిజ్‌లు, టీవీలు, ఫ్యాన్లు, కూలర్లతోపాటు పలు ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి. షార్ట్ సర్క్యూట్‌తో ఇండ్లలోనుంచి పొగలు రావడంతో ఒక్క సారిగా ప్రజలు బయటకు పరుగులు తీశారు. వెంటనే తేరుకొని విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ అధికారులు వైర్లు తెగపడిన ప్రాంతాన్ని పరిశీలించి మరమ్మతులు నిర్వహించారు. అదేవిధంగా పలువురు ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ ప్రదీప్‌గౌడ్ మాట్లాడుతూ అధిక ఓల్టేజీ కారణంగా వైర్లు తెగపడడంతో ఇండ్లల్లో షార్ట్‌సర్క్యూట్ అయ్యిందని చెప్పారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మంత్రి జూపల్లిని కలిసిన నూతన పాలకవర్గం

కొల్లాపూర్, మార్చి 4 : నాగర్‌కర్నూల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రతినిధులు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కొల్లాపూర్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం నూతన అధ్యక్షుడు ఆంజనేయులు, వైస్ చైర్మన్ అల్లోజీ సహా 11 మంది డైరెక్టర్లు, ముదిరాజ్ సంఘం నాయకుడు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మంత్రికి మెమెంటోను అందజేశారు.

లాడ్జీల్లో అసాంఘిక కార్యకలాపాలు!

- **ప్రజావాణిలో ఏఎస్పీకి ఫిర్యాదు**

నాగర్‌కర్నూల్, మార్చి 4 : నాగర్‌కర్నూల్ బస్టాండ్ సమీపంలోని రెండు లాడ్జీలలో అసాంఘిక కార్యకలాపాలను నివారించాలని స్థానికులు సోమవారం అదనపు ఎస్పీ రామేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉదయం మొదలు రాత్రి 12 గంటల వరకు లాడ్జీలు ఉన్న రహదారిలో వచ్చిపోయే వారిని మహిళలు ఇబ్బందులకు గురిచేస్తూ ప్రశ్నిస్తే ఎదురుదాడికి పాల్పడుతున్నారన్నారు. కాలనీవాసులు, మహిళలు ఆ దారిలో వెళ్లాలంటే జంకుతున్నారని, ఇదే విషయమై గతంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించాలని ఏఎస్పీకి వివరించారు.

కల్వకుర్తి డీఎల్‌పీవోగా శ్యాంసుందర్

కల్వకుర్తి రూరల్, మార్చి 4 : కల్వకుర్తి డీఎల్‌పీఓ (డివిజన్ లెవల్ పంచాయతీ ఆఫీసర్)గా శ్యాంసుందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కల్వకుర్తి డీఎల్‌పీవో వి ధులు నిర్వహిస్తున్న పండరీనాథ్ మహబూబ్‌నగర్‌కు బదిలీకాగా ఆయన స్థానంలో నా రాయణపేట నుంచి శ్యాంసుందర్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ఎం పీవో దేవేందర్, కార్యదర్శులు ఆయనను క లిసి బొకే అందించి స్వాగతించారు. కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికలకోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

వెల్దండ, మార్చి 4 : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా, నియామవళి కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైన ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైన కొత్తగా అభివద్ధి పనులు, ప్రారంభోత్సవాలు, రాజకీయపరమైన సమావేశాలు గానీ, ఫ్లెక్సీల ఏర్పాటు చేస్తే ఎన్నికల నియామవళి ఉల్లంఘించనవారతారన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, మార్చి 4 : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని మండల ప్రజలు ఉల్లఘించొద్దని ఎంపీడీవో మోహన్‌లాల్ అన్నారు. సోమవారం నుంచి ఎన్నికలకోడ్ అమలులోకి రావడంతో గ్రామాల్లో కొత్త పనుల ప్రారంభోత్సవం, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీ నివాసులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

అమ్రాబాద్, మార్చి 4 : మండలంలోని వటువర్లపల్లి సమీపంలో శివ సన్నిధి సేవా సమితి ఆధ్వర్యంలో కాలినడకన శ్రీశైలానికి వెళ్తున్న శివమాలధారులు, భక్తులకు సోమవారం అన్నదానం, పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సురేష్ పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 4 : శ్రీశైలానికి కాలినడకన వెళ్తున్న శివస్వాములకు పట్టణంలో రోడ్డు సేఫ్టీ విశ్లేషకుడు వెంకటేశ్ సోమవారం పండ్లు, తాగునీరు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుర్మయ్య ఉన్నారు.

హంతకులను శిక్షించాలి

కొల్లాపూర్, మార్చి 4 : విశాఖపట్నం జిల్లా బక్కన్నపాలెంకు చెందిన ఫొటోగ్రాఫర్ సాయికుమార్‌ను ఫొటోషూట్ ఉందని తీసుకెళ్లి దారుణంగా హత్య చేసిన నిందితులను శిక్షించాలని జిల్లా ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సలహాదారు, శ్రీనువాసులు ప్రకటనలో తెలిపారు.

ఇద్దరు వ్యక్తులు బైండోవర్

అచ్చంపేట రూరల్, మార్చి 4 : మండలంలోని గుంపన్‌పల్లికి చెందిన కేతావత్ నిరంజన్, ముడావత్ రాములు అడవి జంతువులను వేటాడానికి ఉచ్చులు, గొడ్డళ్లు, రెండు కత్తులతో అర్ధరాత్రి తిరుగుతుండగా అటవీ సిబ్బంది గుర్తించి పట్టుకున్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం వారిపై కేసు నమోదు చేసి తాసీల్దార్ మురళీమోహన్ ఎదుట హాజరుపర్చగా బైండోవర్ చేసినట్లు ఎఫ్ఆర్‌వో రాజేందర్ తెలిపారు. ప్రవర్తన మార్చుకునేందుకు రూ.2లక్షల జరిమానా విధించామన్నారు.

యువతి అదృశ్యం..

అమ్రాబాద్, మార్చి 4 : మండలంలోని వంగురోనిపల్లికి చెందిన తలారి సాయిలు, వెంకటమ్మ దంపతుల కూతురు యామిని డిగ్రీ చదువుతున్నది. ఈ నెల 2వ తేదీ మధ్యా హ్నం బహిర్భూమికని వెళ్లిన యువతి మళ్లీ ఇంటికి రాలేదు. అనుమానం వచ్చి చుట్టు పక్కల, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. కాగా కొంతకాలంగా జం గంరెడ్డిపల్లికి చెందిన గణేశ్‌తో యామిని తరు చూ ఫోన్‌లో మాట్లాడేదని, అతడే తీసుకెళ్లి ఉంటాడని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కే సు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.